క్లుప్తంగా

పోలేరమ్మ తిరునాళ్ల



పోలేరమ్మ తిరునాళ్లలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, నాయకులు

కావలి: పట్టణంలోని వైకుంఠపురం పెంకుల ఫ్యాక్టరీ రోడ్డులోని పోలేరమ్మ తిరునాళ్ల ఆదివారం జరిగింది. స్థానికులు పొంగళ్లు పెట్టుకొని అమ్మ వారికి మొక్కులు తీర్చుకున్నారు. ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి భక్తులతో పాటు పాల్గొని అమ్మ వారికి మొక్కులు తీర్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరు చిన్న పుల్లయ్య, పద్మ, కొమారి రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్‌కు పది ప్రశ్నపత్రాలు



ఆత్మకూరు: పోలీస్‌స్టేషన్ చేరిన పదో తరగతి ప్రశ్నపత్రాలు

ఆత్మకూరు: పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్ష ప్రశ్నపత్రాలు ఆదివారం ఆత్మకూరు పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. ప్రభుత్వ ఉన్నత పాఠశాల డీఓ సీహెచ్ రమణయ్య, మరో పాఠశాల డీఓ బి.కోటేశ్వర రావు ప్రశ్నపత్రాల బాక్స్‌లను పోలీస్‌స్టేషన్‌లో పరిశీలించి సిబ్బంది సహకారంతో భద్రపరిచారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన పది ప్రశ్నపత్రాలు

ఉదయగిరి: వచ్చే నెల 3 నుంచి 15వ తేదీ వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నపత్రాల బండిల్స్ ఆదివారం స్థానిక పోలీసుస్టేషన్‌కు చేరుకున్నాయి. జిల్లా విద్యాశాఖ నుంచి ప్రత్యేక వాహనంలో పోలీసుల బందోబస్తు మధ్య పేపర్ బండిల్స్‌ను తీసుకురాగా వాటిని పరీక్షల నిర్వహణ చీఫ్, డిపార్ట్‌మెంట్ అధికారులు పరిశీలించి స్టేషన్‌లో భద్రపరిచారు. అనంతరం ఎంఈఓ మస్తాన్‌వలి మాట్లాడుతూ మండలంలో గండిపాళెం గురుకుల పాఠశాల, జెడ్పీ‌ఉన్నత పాఠశాల, ఉదయగిరి ప్రభుత్వ ఉన్నత, సెయింట్ మేరీస్ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని అందులో 524 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారన్నారు.

ఆసరా నగదును సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న కౌన్సిలర్, మెప్మా సిబ్బంది

ఆత్మకూరు: పొదుపు మహిళలకు గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా పథకం కింద పొదుపు రుణాల మొత్తాన్ని నాలుగు విడతలుగా వచ్చే ఆ నగదును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా సిబ్బంది సూచించారు. మున్సిపల్ పరిధిలోని 4వ వార్డులో కౌన్సిలర్ కౌసల్యమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ ఆసరా వేడుకలు ఆదివారం నిర్వహించారు. మెప్మా సీఈఓ మాధవి, సిబ్బంది పాల్గొన్నారు. ఆ వార్డు పరిధిలోని పొదుపు సంఘాల మహిళలకు ఏ మేరకు 3వ విడత వైఎస్సార్ ఆసరా నగదు జమ అయ్యేది వివరించి చెప్పారు.

అకాల వర్షానికి రైతుల ఆందోళన



కలిగిరి: మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పచ్చిశనగ పంట కోసిన రైతులు వర్షానికి ఓదేలు తడిచి పోవడంతో తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం సాగులో ఉన్న పత్తి, మిరప పంటలపై కూడా ఈ వర్షాలు తీవ్ర ప్రభావం చూపుతాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బాలుడి కుటుంబానికి ఆర్థిక సాయం

జలదంకి: మండలంలోని బ్రాహ్మణక్రాకలో పిడుగుపడి మృతి చెందిన అవుల నాని (11) కుటుంబ సభ్యులకు ఆదివారం కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ నెల 23న ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షం సమయంలో అవుల శ్రీనివాసులు–అల్లూరమ్మ కుమారుడు నాని పోలేరమ్మ గుడి సమీపంలో తాతతో కలిసి బాతులు మేపుతుండగా పిడుగుపాటుకు గురై మృతి చెందిన సంగతి తెలిసిందే. దీంతో వంటేరు నాని కుటుంబసభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల సుధాకర్, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రాణాంతక హైవే

నెల్లూరు– ముంబయి జాతీయ రహదారి ప్రాణాంతక మార్గంగా మారింది. కృష్ణపట్నం పోర్టు నుంచి కర్ణాటకలోని బళ్లారి వరకు నాలుగేళ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న 67వ నంబరు జాతీయ రహదారి నేషనల్ హైవే అథారిటీ వారి నిర్లక్ష్యం, నిర్వహణ లోపంతో వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాంతక ప్రయాణాలను కొనసాగించాల్సి వస్తోంది. ప్రధాన రహదారి పలుచోట్ల గుంటలు పడినా అనేక వంతెనలు సైతం స్లాబ్‌లు రంధ్రాలు పడి ఛిద్రమైన నెలలు తరబడి కొన్ని సంవత్సరాలు తరబడి కొన్ని పట్టించుకోకుండా వదిలేయడంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తప్పనిసరి పరిస్థితుల్లో రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఉంది.

- నెల్లూరు–ముంబయి ఎన్‌హెచ్‌పై గుంతలు
- వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు



కేతామన్నేరువాగుపై నిర్మించిన బ్రిడ్జి వద్ద ఆదివారం సాయంత్రం సింగిల్ లైన్ ట్రాఫిక్ జామ్

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో నాలుగు నెలల క్రితం ఓ వంతెనపై ఏర్పడ్డ రంధ్రం కారణంగా రాత్రి వేళల్లో ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మండలంలోని గొల్లపల్లి వద్ద నూతన వంతెన స్లాబ్‌లకు మధ్యలో అమర్చిన ప్లేట్లు పైకిలేచి ప్రాణాంతకంగా తయారవ్వడంతో ఏడాది క్రితం తాత్కాలిక మరమ్మతులు చేసి సరిపెట్టారు. నెల్లూరు–వైఎస్సార్ జిల్లాల సరిహద్దుల్లో ఉన్న కదిరినాయుడుపల్లి వద్ద కేతామన్నేరు వాగుపై నిర్మించిన బ్రిడ్జి స్లాబ్ 8 సంవత్సరాల క్రితం పలుచోట్ల రంధ్రాలు పడడంతో డివైడర్లు, డైవర్షన్లు ఏర్పాటు చేసి అప్పటి నుంచి మూడు వరసల రోడ్డులో ఒకే వరసతో వాహనాల రాకపోకలు సాగేలా ఏర్పాటు చేసిన అధికారులు ఆ తర్వాత సమస్య పరిష్కారానికి చొరవ చూపిన దాఖలాలులేవు. బోయలచిరివెళ్ల, కరటంపాడు సమీపంలోని వంతెనకు ఇరువైపులా ఉన్న రోడ్డు గుంతలమయంగా మారింది. వేగంగా రాకపోకలు సాగించే వాహనాలు వాటిని గుర్తించలేక భారీ కుదుపులకు లోనవుతుండడంతో వాహనాల్లో ప్రయాణిస్తున్న వారు ఒళ్లుగుల్ల చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. నేషనల్ హైవే అథారిటీ నిర్లక్ష్యం, నిర్వహణ లోపంతో 67వ నంబరు జాతీయ రహదారి ఛిద్రమై ప్రయాణికులు, వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేకపోవడం గమనార్హం.



గొల్లపల్లి వద్ద బొగ్గేరుపై నూతనంగా నిర్మించిన వంతెనపై ఏర్పడిన గుంతలు

నిర్వహణ గాలికి..

67వ నంబరు జాతీయ రహదారి రోడ్డు నిర్వహణకు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ బాధ్యతలను గాలికి వదిలేశారు. నిర్వహణ పేరుతో తరచూ కొన్ని ప్రాంతాల్లో జాతీయ రహదారికి ఇరువైపులా రోడ్డు మార్జిన్లకు, వంతెనలకు రంగులు వేసి ఉన్నతాధికారుల ఆశీస్సులతో బిల్లులు చేయించుకోవడం మినహా మిగతా బాధ్యతలను పట్టించుకోకుండా వదిలేశారని విమర్శలు ఉన్నాయి. వంతెనల మీద ఇరువైపులా పేరుకుపోయిన మట్టి తొలగిస్తున్న పాపాన పోలేదు. పలు ప్రదేశాల్లో రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లు తొలగించడం కొన్ని ప్రధాన గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెంట్రల్ డివైడర్లలో కంప చెట్లు మొలిచి ఇబ్బందిగా పరిణమించినా అసలు పట్టించుకోకపోవడంపై సర్వత్రా తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

తరచూ వాహనాల స్తంభన

కదిరినాయుడుపల్లి వద్ద కేతామన్నేరు వాగుపై నిర్మించిన వంతెనపై ఏకవరస రాకపోకలు కారణంగా తరచూ వాహనాలు స్తంభిస్తున్నాయి. ఆదివారం సాయంత్రం భారీ వాహనం అడ్డురావడంతో సుమారు గంటసేపు ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు. జాతీయ రహదారి నిర్వహణ కోసమంటూ టోల్ ప్లాజాలుగా సైతం ఏర్పాటు చేసి వాహనదారుల వద్ద ముక్కుపిండి వసూలు చేస్తున్న నేషనల్ హైవే అథారిటీ నిర్వహణలో మాత్రం ఆ పటిమ చూపించలేకపోవడం వారి అసమర్థతకు పరాకాష్టగా నిలుస్తోంది. నెలలు, సంవత్సరాలు తరబడి ఈ రహదారిపై కొనసాగుతున్న వాహనదారులు, ప్రయాణికుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం కొసమెరుపు.

> **కాంట్రాక్టర్ బాగనే చేస్తున్నారు..**
> 67వ నంబరు జాతీయ రహదారి నిర్వహణ టెండరు దక్కించుకున్న కాంట్రాక్టర్ బాగానే బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఎక్కడా ఏ ఇబ్బందులు తలెత్తినా తక్షణమే పరిష్కరిస్తున్నాం. చిన్న చిన్న సమస్యలు ఎదురవుతున్నాయి. వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.
> – గోవర్ధన్, నెల్లూరు జోన్ ప్రాజెక్ట్ డైరెక్టర్



ఆత్మకూరు ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో వంతెనపై రంధ్రం ఏర్పడగా డివైడర్లు అడ్డు పెట్టిన దృశ్యం

పచ్చ మీడియా నిత్యం అబద్ధాల ప్రచారమే



జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: అభివృద్ధి, సంక్షేమ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కావలి నియోజకవర్గంలో తనను టీడీపీకి చెందిన ఎల్లో మీడియా నిత్యం దుష్ప్రచారాలు చేస్తోందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ముసునూరు లో జగనన్న మెగా లేఅవుట్‌ను ఆదివారం ఎమ్మెల్యే సందర్శించారు. ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని, మౌలిక సదుపాయాలు ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రావెల్ మాఫియా, ఇసుక మాఫియా అంటూ ఎల్లో మీడియా తాము ప్రజలకు చేస్తున్న మంచి పనులు మర్చిపోయేలా చేయడానికి దారుణమైన తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయన్నారు. బెంగళూరులో వ్యాపారాలు చేసుకుని సంపాదించుకున్న తర్వాతనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. తాను ప్రజలకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే ఇంజినీరింగ్ కళాశాల, సీబీఎస్ఈ స్కూల్ స్థాపించానని చెప్పారు. టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా నారాయణ ఉన్నప్పుడు ఆయనే స్వయంగా నా ఇంటికి వచ్చి రూ.50 కోట్లు ఇస్తానని టీడీపీలో చేరమని ఒత్తిడి తెచ్చారని, తాను చూడని డబ్బా.. ఆ డబ్బు తనకు ఎందుకని సున్నితంగా తిరస్కరించి, దిక్కుమాలిన టీడీపీలో తాను చేరనని స్పష్టం చేశానన్నారు. అయితే ఎల్లో మీడియా తాను ఇప్పుడు టీడీపీలో చేరుతున్నట్లు ప్రచారం చేస్తుండడంతో చూస్తే నవ్వు వస్తుందన్నారు.

ఎడిట్ వాయిస్‌తో దుష్ప్రచారం

ఎల్లో మీడియా తాను ప్రజలతో మాట్లాడిన అంశాలను పూర్తిగా కాకుండా, కట్‌లు చేసి వివాదస్పదంగా నా మాటలు వచ్చేలా ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. అయినా తాను దేనికి భయపడే వాడిని కాదని, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, తనను గెలిపించిన ప్రజలకే మాత్రమే తాను జవాబుదారీగా ఉంటానన్నారు. కావలి నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కావలి–తుమ్మలపెంట రోడ్డు, పెద్దపవని రోడ్డులోని బిడ్జి నిర్మాణ పనులు టీడీపీ నాయకులకు చెందిన కాంట్రాక్టర్లు పని చేయకుండా వెళ్లిపోయారన్నారు. ఈ రెండు ప్రధాన నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముసునూరు జగనన్న మెగా లేఅవుట్‌లో లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసి గృహ ప్రవేశాలు జరుపుకునేలా శ్రద్ధ తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వీకే శీనానాయక్, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ యు.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, పందింటి కామరాజు, పొనుగోటి అనురాధ, జనిగర్ల మహేంద్రయాదవ్, కుందుర్తి కామయ్య, కనపర్తి రాజశేఖర్, వేమిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, పుల్లా శ్రీనివాసులురెడ్డి, మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే సీఎం జగన్ లక్ష్యం

- గడపగడపకు మన ప్రభుత్వం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యేప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: సమాజంలో ఆర్థిక అసమానతలను రూపుమాపడానికి దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని వినూత్నమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. కావలి మండలం అన్నగారిపాళెం పంచాయతీ పూలదొరువులో ఆదివారం ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారికి ఏఏ పథకాలు వస్తున్నాయి అడిగారు. ఇప్పటి వరకు వారికి ఏఏ పథకాలు అందాయో ప్రభుత్వం ముద్రించిన బుక్‌లెట్‌ను వారికి అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందేలా, అభివృద్ధి పనులు చేయడానికి ప్రాధాన్యత ఇస్తూ సీఎం జగన్ చేస్తున్న పాలన గురించి ప్రజలు చర్చించుకోకుండా టీడీపీ నాయకులు చెత్త అంశాలను ప్రచారాలు చేస్తూ ప్రజలను గందరగోళ పరుస్తూ పబ్బం గడుపుకోవడానికి కుట్రలు పన్నుతున్నారని అన్నారు. జువ్వలదిన్నెలో ఫిషింగ్ హార్బర్ త్వరలో ప్రారంభమవుతుందని, దీని వల్ల హార్బర్‌ను అనుకుని ఉన్న గ్రామాలన్నీ కూడా అద్భుతంగా అభివృద్ధి చెంది, ప్రజల ఆస్తులు కూడా ధరల గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. రాబోయే రోజుల్లో జగన్ సారథ్యంలోని ప్రభుత్వం ప్రజలకు మరిన్ని మేలు చేస్తుందని, ఆయన్ను ప్రజలు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వెఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆకాశం మేఘావృతం



ఆత్మకూరులో మేఘావృతమైన ఆకాశం

ఆత్మకూరు: పట్టణంలో ఆదివారం సాయంత్రం నల్లటి మబ్బులతో ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమైంది. ఓ వైపు వరికోతలు కోస్తున్న నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత వారం కురిసిన వర్షాలకే కొంత మేర వరి పైరు దెబ్బతిన్న విషయం తెలిసిందే. దీంతో మరోసారి మేఘావృతమై వర్షం కురియనుండడంతో వారిలో ఆందోళన అధికమైంది. దీంతో కొందరు వరి కోతలు నిలిపివేసి అప్పటి వరకు వరి కోతతో వచ్చిన ధాన్యాన్ని భద్రపరుచుకునే పనుల్లో నిమగ్నమయ్యారు.

శ్రీరామనవమి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి



మాట్లాడుతున్న ఎస్సై విశ్వనాథ్‌రెడ్డి

మర్రిపాడు: మండలంలో శ్రీరామనవమి వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై విశ్వనాథ్‌రెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఎస్సై విలేకర్లతో మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుంచి 10వ తరగతి పరీక్షలు జరుగుతున్నందున ఉత్సవాల సమయంలో విద్యార్థులకు ఆటంకం లేకుండా పరిమితంగా సౌండ్ పెట్టుకోవాలన్నారు. ఉత్సవాల్లో మైక్ సెట్‌కు అనుమతి తీసుకోవాలన్నారు. శ్రీరామనవమి వేడుకల్లో అనైతిక కార్యకలాపాలు నిర్వహించరాదన్నారు. భక్తిభావంతో వేడుకలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు.

గంగమ్మకు నెలపొంగళ్లు



విశేష అలంకారంలో గంగమ్మ తల్లి



గంగమ్మ తల్లికి నెలపొంగళ్లు పెడుతున్న మహిళలు

సంగం: త్రివేణి సంగమం ఒడ్డున కొలువైన గంగమ్మ తల్లికి ఆదివారం సాయంత్రం మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో నెల పొంగళ్లను పెట్టారు. గంగమ్మ తల్లికి యాదవకుల క్షత్రియులు ఇటీవల గంగమ్మతల్లి జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గంగమ్మ తల్లి ప్రతి నిత్యం ప్రత్యేక అలంకరణలో భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆదివారం సాయంత్రం మహిళలు అత్యంత భక్తితో పొంగళ్లు పెట్టి నేవైద్యం సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని విశేష పూలతో సుందరంగా అలంకరించారు.

ఘనంగా అచ్చమాంబ పొంగళ్లు

మర్రిపాడు: మండలంలోని పొంగూరు మాలిచెలో కొలువైన అచ్చమాంబ పేరంటాళ్లకు ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్లు పెట్టి నైవేద్యాలు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు ఉపవాసాలు ఉండి మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి వెంకటేశ్వర్లు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం వేళ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

ఘనంగా దేవుళ్లకు పొంగళ్లు

ఉదయగిరి: మండలంలోని గండిపాళెం జలాశయం ప్రాంగణంలోని సిద్ధేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శివలింగ, నందీశ్వర, ఇతర దేవతామూర్తుల విగ్రహాలు నూతనంగా ప్రతిష్టించి 41 రోజులైన సందర్భంగా ఆదివారం గ్రామస్తులు వైభవంగా భక్తిశ్రద్ధలతో పొంగళ్లు పెట్టారు. మహిళా భక్తులు పొంగలి సామగ్రిని కొత్త బుట్టలో చేర్చుకుని మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం పొంగళ్లు పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చిరు వ్యాపారుల వద్ద పన్ను వసూలుకు వేలం

- మున్సిపాలిటీకి రూ.39 లక్షలు రాబడి

కావలి: పట్టణంలో తోపుడు బండ్లు మీద, గంపల్లో పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు అమ్మకాలు చేసే వారి నుంచి మున్సిపాలిటీ పన్ను వసూలు చేసేందుకు వేలం పాట నిర్వహించింది. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.39 లక్షలకు పాటదారుడు దక్కించుకున్నాడు. పన్ను వసూలుకు మున్సిపాలిటీ ఏటా వేలం నిర్వహిస్తోంది. వేలం దక్కించుకున్న కాంట్రాక్టర్ ఈ చిరు అమ్మకాలు చేసే వారి నుంచి రోజూ పన్నులు వసూలు చేసుకుంటారు. కావలి మున్సిపాలిటీ అధికారులు 2020–21 ఆర్థిక సంవత్సంలో వేలం పాట నిర్వహించి రూ.15 లక్షలకు పాట పాడుకున్న వారికి ఈ పన్నులు వసూలు చేసుకునే అధికారం అప్పగించారు. 2021–22 ఆర్థిక సంవత్సరంలో రూ.15.60 లక్షలకు, 2022–23 ఆర్థిక సంవత్సరంలో 16.05 లక్షలకు పాట పాడుకున్నారు. ఈ మూడేళ్లకు సంబంధించి రూ.25 లక్షలు బకాయిలు పాట పాడుకున్న వారు మున్సిపాలిటీకి చెల్లించాల్సి ఉంది. ఆ బకాయిలు తాలూకా వసూలు కోసం పాట పాడుకున్న వారికి మున్సిపాలిటీ నుంచి నోటీసు పంపగా, సానుకూలంగా స్పందన వస్తున్నట్లు మున్సిపాలిటీ వర్గాలు తెలిపాయి. తాజాగా 2023–24 ఆర్థిక సంవత్సరానికి మున్సిపాలిటీ వేలం నిర్వహించగా, రూ.39 లక్షలకు పాటను కొత్త వారు దక్కించుకున్నారు. పాట దక్కించుకున్న వారు రూ.6 లక్షలు మున్సిపాలిటీకి చెల్లించారు. మరో రూ.13 లక్షలు సోమవారం జమ చేయనున్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలి



పాదయాత్ర నిర్వహిస్తున్న ఎంఎస్‌పీ నాయకులు

మర్రిపాడు: ఎస్సీ వర్గీకరణను వెంటనే చేపట్టాలని ఎంఎస్‌పీ జిల్లా కన్వీనర్ పందిటి అంబేడ్కర్ అన్నారు. మండలంలోని రాంపల్లి, నందవరం, డీసీపల్లి గ్రామాల మీదుగా ఆదివారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం తాము రెండో విడత పాదయాత్ర నిర్వహిస్తున్నామన్నారు. బీజేపీ ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణ చేపడుతామని హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం మాట మార్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఈ నెల 31న నెల్లూరులోని కలెక్టరేట్‌ను ముట్టడిస్తున్నామన్నారు. అందుకోసం పాదయాత్ర నిర్వహించి అన్ని గ్రామాల్లో చైతన్యం చేసి ముట్టడి కార్యక్రమానికి తరలిరావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు బొద్దుకూరు మహేష్, సొంపల్లి హజరత్, రమేష్, చిన్నయ్య, రామయ్య, పెంచలయ్య, శ్రీను పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు



చినక్రాకలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలిస్తున్న వంటేరు వేణుగోపాల్‌రెడ్డి

జలదంకి: అకాల వర్షానికి జలదంకి మండలంలో దెబ్బతిన్న వరి, పత్తి పంటల రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని కావలి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర రాజకీయ సలహా కమిటీ సభ్యుడు వంటేరు వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మండలంలోని బీకే అగ్రహారం, బ్రాహ్మణక్రాక, చినక్రాక గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న వరి, పత్తి పంటలను పరిశీలించారు. నష్టపోయిన రైతులతో మాట్లాడారు. బ్రాహ్మణక్రాక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో దెబ్బతిన్న పంటల వివరాలను రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూస్తానన్నారు. నష్టపోయిన రైతుల వివరాలను పారదర్శకంగా నమోదు చేయాలని వ్యవసాయశాఖ అధికారులకు ఫోన్ ద్వారా సూచించారు. అనంతరం తొమ్మిదో మైలు వంటేరు వరదారెడ్డి గిరిజన కాలనీలో పర్యటించి దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. త్వరలో మరమ్మతులు చేయిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు వంటేరు గోవర్ధన్‌రెడ్డి, వేలమూరి పాండు రంగారెడ్డి, దేవరపల్లి కృష్ణారెడ్డి, వేలమూరి రాంమోహన్‌రెడ్డి, వేలమూరి వెంకటేశ్వర్లురెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి గడప గడపకు మన ప్రభుత్వంపై సమీక్షలు

ఆత్మకూరురూరల్: ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా మండలంలో సోమవారం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆత్మకూరు ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వెన్నవాడ, మంగళవారం వాశిలి, నువ్వూరుపాడు గ్రామాల్లో జరిగే సమావేశాలకు అందరు మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తప్పని సరిగా పాల్గొనాలని కోరారు.

ఆధార్ నమోదు స్పెషల్ డ్రైవ్

ఆత్మకూరు మండలంలోని చెర్లోయడవల్లి, బోయలచిరివెళ్ల, వాశిలి గ్రామ సచివాలయాల వద్ద సోమ, మంగళ, బుధవారాల్లో ప్రత్యేక ఆధార్ నమోదు క్యాంపులు నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5 ఏళ్లలోపు పిల్లలు, పదేళ్లు పైబడిన వారు తమ వివరాలను ఆధార్ కార్డుల్లో పొరపాటు లేకుండా సరిదిద్దుకోవాలన్నారు. సచివాలయాల వలంటీర్లు ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఒత్తిడితోనే అనారోగ్యం



ఆత్మకూరు అభిరామ్ ఆసుపత్రిలో పోలీసు అధికారులకు పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



కావలి వైద్యశాల్లో పరీక్షలు నిర్వహించుకున్న ఉదయగిరి సర్కిల్ సీఐ, సిబ్బంది

- డాక్టర్ శ్రావణ్‌కుమార్
- పోలీసులకు వైద్య పరీక్షలు

ఆత్మకూరు: ఉద్యోగ విధుల్లో పలువురు తీవ్రఒత్తిడికి గురవుతుంటారని, ఒత్తిడితోనే అనారోగ్యాలు దరిచేరుతాయని అభిరామ్ ఆస్పత్రి నిర్వాహకులు, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ అన్నారు. ఎస్పీ సీహెచ్ విజయా రావు, ఆత్మకూరు డీఎస్పీ ఎస్.కోటారెడ్డి సూచనలతో అభిరామ్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్‌స్టేషన్ల అధికారులు, సిబ్బందికి మూడు రోజుల పాటు వైద్య పరీక్షలు నిర్వహించే కార్యక్రమం ఆదివారం చేపట్టారు. ఇటీవల తీవ్రమైన గుండెపోటుతో ఆత్మకూరు సీఐ ఎం.నాగేశ్వరరావు మృతి చెందిన విషయం తెలిసిందే. పోలీసులు ఒత్తిడికి గురై అనారోగ్యం పాలవుతున్నారని గుర్తించిన ఆ శాఖ ఉన్నతాధికారులు వారిని గుండె పరీక్షలు చేయించుకోవాలని సూచించిన క్రమంలో ఆత్మకూరులో ప్రత్యేక శిబిరం నిర్వహించి వైద్య పరీక్షలు చేస్తున్నట్లు డాక్టర్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఎకో, ఈసీజీ పరీక్షలను సిబ్బందితో కలిసి ఆయనే స్వయంగా నిర్వహించారు. సుమారు 80 మందికిపైగా ఆదివారం పరీక్షలు నిర్వహించారు. మిగిలిన వారికి సోమవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తొలుత పోలీసుశాఖలో హోంగార్డులు మొదలు ఉన్నతాధికారుల వరకు డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల సిబ్బందికి మూడు రోజుల పాటు క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. ఎలాంటి అనారోగ్య సమస్యలు ఉన్నా వారికి తెలియజేసి మందులు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. నడక వంటి వ్యాయామం తప్పనిసరి అని ఒత్తిడికి గురైనప్పుడు యోగా, ధ్యానం వంటివి చేస్తూ డాక్టర్ల సలహాతో మందులు వాడాలని సూచించారు. ఎస్సై ఎం శివశంకర్‌రావు మాట్లాడుతూ ముందుగా పరీక్షలు చేయించుకోవాలని సిబ్బందికి సూచించామన్నారు.

పోలీసులకు వైద్యపరీక్షలు

ఉదయగిరి: ఎస్పీ విజయారావు ఆదేశాల మేరకు ఉదయగిరి సర్కిల్ పరిధిలోని పోలీసులు ఆదివారం కావలిలోని కందుకూరి వైద్యశాలకు వెళ్లి వైద్యపరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా సీఐ గిరిబాబు మాట్లాడుతూ సిబ్బంది ప్రతి రోజు వ్యాయామం చేయడంతో పాటు, నెలకు రెండు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

16వేల పశువులకు టీకాలు

వరికుంటపాడు: జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండలంలోని వరికుంటపాడు, పెద్దిరెడ్డిపల్లి పశువైద్యశాలల పరిధిలో ఈ నెల నుంచి ఇప్పటి వరకు 16,104 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ముందస్తుగా ఉచితంగా వేయడం జరిగిందని మండల ఇన్‌చార్జి పశువైద్యాధికారి ఎస్‌వీఎస్ రాఘవేంద్రశర్మ ఆదివారం తెలిపారు.